అల్లాహ్ హలాలు పర్చిన విషయాలను వారు హరామ్ చేయలేదా మీరు వాటిని హరామ్ గా భావించలేదా ?అల్లాహ్ నిషిద్ధపర్చిన విషయాలను హలాల్ చేయలేదా మీరు వాటిని హలాల్ గా భావించలేదా అని ప్రశ్నించారు ,దానికి నేను అవును అన్నాను ప్రవక్త - దాస్యం చేయడం అంటే అదే అని జవాబిచ్చారు .

అదీ బిన్ హాతిమ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ఆయన మహనీయ ప్రవక్తను ఈ ఆయత్ పటిస్తుండగా విన్నాను “ "اتَّخَذُوا أَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ أَرْبَابًا مِنْ دُونِ اللَّهِ وَالْمَسِيحَ ابْنَ مَرْيَمَ وَمَا أُمِرُوا إِلاَّ لِيَعْبُدُوا إِلَهًا وَاحِدًا لا إِلَهَ إِلاَّ هُوَ سُبْحَانَهُ عَمَّا يُشْرِكُونَ" {వారిలోని పండితులను మరియు సన్యాసులను అల్లాహ్ కు సాటిగా వారు ప్రభువు గా చేసుకున్నారు మరియు మర్యం పుత్రుడైన ఈసా ఆయన వారికి కేవలం ఏక దైవ ఆరాధన చేయాలని ,అల్లాహ్ తప్ప వాస్తవ ఆరాధ్యుడు లేడు అని ,అల్లాహ్ కు సాటికల్పిస్తున్న విషయాలన్నింటి నుండి ఆయన పరిశుద్ధుడు అని భోదించారు }‘నేను దైవప్రవక్తతో మేము వారిని ఆరాధించేవారము కాదు కదా ?అని అడిగాను ప్రవక్త బదులిస్తూ ‘వారు అల్లాహ్ హలాలు పర్చిన విషయాలను హరామ్ చేయలేదా మీరు వాటిని హరామ్ గా భావించలేదా ? అల్లాహ్ నిషిద్ధపర్చిన విషయాలను హలాల్ చేయలేదా మీరు వాటిని హలాల్ గా భావించలేదా ? అని ప్రశ్నించారు ,దానికి నేను అవును ! అన్నాను ఆయన మరి అదే దాస్యం చూపడం అంటే అని జవాబిచ్చారు

[దృఢమైనది] [దాన్ని తిర్మిజీ ఉల్లేఖించారు]

మహనీయ దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్ యూదుల మరియు క్రైస్తవుల కు చెందిన ఈ ఆయత్ పఠించి"వారు తమ పండితులను,సన్యాసులను ప్రభువుగా మలుచుకున్నారు ,వీరు ప్రజల కొరకు చట్టాలను మలిచేవారు ,షరీఅతుకు వ్యతిరేఖంగా అవి ఉండేవి ,ప్రజలు వారికి విధేయత చూపేవారు - అన్న విషయాలు చెప్పినప్పుడు సహాబీ విన్నారు కానీ అర్ధం ఆయనకు చేసుకోవడం క్లిష్టమైంది ,ఆయన ఆరాధన అంటే సజ్దాలు మొ ”చేయడం వరకే పరిమితం అనుకున్నారు ,కానీ దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్ వారు సహాబీకి కలిగిన సంశయాన్ని దూరంచేస్తూ - పండితుల మరియు సన్యాసుల ఆరాధన అర్ధఏమిటంటే ‘ అల్లాహ్ మరియు దైవప్రవక్త ఆదేశాలకు వ్యతిరేఖంగా హలాలు ను హరాము గా హరామును హలాలు గా ప్రకటించడంలో వారి కి విధేయత చూపడం .

http://sunnah.global/hadeeth/te/show/3384